# సీజనల్ దందా..!

**- ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తే..వైద్యుడే..!**

**(తరువాయి)** ప్రజల అమాయకత్వం వారి అవసరాలను ఆసరాగా చేసుకొని కొందరు పరి జ్ఞానం లేని వ్యక్తులు ఎంబీబీఎస్ డాక్టర్ దగ్గర ఆరు నెలలు నుంచి సంవత్సరం పాటు పనిచేస్తే చాలు డాక్టర్ల అవతారం ఎత్తుతున్నారు. పట్టా పరిజ్ఞానం లేకపోయినా వైద్యులుగా చలామణి అవుతున్నారు. వాస్తవానికి ఆర్ఎంపీ ప్రాథమిక వైద్యం చేయడానికి మాత్రమే అర్హులు. జ్వరానికి పారాసిటమల్, జలుబుకు డికోల్డ్ లాంటి చిన్నచిన్న మాత్రలు ఇస్తే సరిపోతుంది. కానీ చాలా మంది వారి పరిధి దాటి వైద్యం చేస్తున్నారు. అవగాహన లేక కొంత..రోగం తొందరగా తగ్గితే మంచి డాక్టరుగా పేరు సంపాదించాలన్న ఆత్రుతలో అవసరమున్న దానికంటే ఎక్కువ మోతాదులో మందులిస్తున్నారు. ఈ క్రమంలో మళ్లీ అనారోగ్యం వస్తే గతంలో ఇచ్చిన మోతాదు మించి మందులు ఇవ్వాల్సి వస్తోంది. తద్వారా రోగి బలహీన పడిపోవడమే కాకుండా ఎక్కువ రోగాలతో సహవాసం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఆయా పరిస్థితుల్లో అన్ని రకాల టెస్టులు నిర్వహిస్తున్నారు. వచ్చిన రోగం కంటే డిశ్చార్జ్ అయ్యేటప్పుడు వేసే బిల్లు చూస్తేనే మరో కొత్త రోగం పుడుతుంతేమోనని భయపడాల్సిన పరిస్తితి ఏర్పడుతోంది.

**- పుట్టగొడుగుల్లా ప్రాథమిక చికిత్స కేంద్రాలు..!**

పెద్ద పెద్ద ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యుల దగ్గర ఇంజక్షన్ ఇవ్వడమో, ప్రాథమిక చికిత్స చేయడం వస్తే చాటు సొంతంగా క్లీనిక్‌లు పెట్టడం పరిపాటి అయిపోయింది. కాంపొండర్‌గా పని చేసిన సమయంలో తెలిసిన కాస్తోకూస్తో పరిజ్ఞానంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్యులుగా చలామణి అవుతున్నారు. ఎమ్మిగనూరులో వీధి వీధినా పుట్టగొడుగుల్లా ప్రాథమిక చికిత్స కేంద్రాలు తెరుస్తున్నారు. క్లీనిక్ అనుబంధంగా స్నేహితుడో, తెలిసిన వారితో అద్దెకు తీసుకువచ్చిన ఫార్మా సర్టిఫికేట్లతో మెడికల్ షాప్‌ను ఏర్పాటు చేయిం చడం అందులోనే మందులు కొనుగోలు చేసేలా ప్రజలను మళ్లించడం చేస్తున్నారు. అధికారుల కళ్లు కంపేందుకు ప్రాథమిక చికిత్సాలయం అని బోర్డు పెట్టి ఇంటింటికీ తిరుగుతూ రోగులకు ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నారు. నిత్యం ఒక్క ఆర్ఎంపీ వైద్యుడు రోజులు వేలల్లో ఒక్క రోజుకు సంపాదిస్తున్నాడంటే వారు చేస్తున్న వైద్యం ఏ స్థాయిలో ఉంటుందో అర్థమవుతోంది. ఇంత తతంగం జరుగుతున్నా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**- నేను చెప్పిందే రోగం..చేసిందే వైద్యం..!**

గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఆర్ఎంపీలకు అండగా ఓ సొసైటిలో సభ్యుడిగా ఉన్న ఓ ఆర్ఎంపీ ఉన్నట్లు సమాచారం. విద్యా అర్హత, పరిజ్ఞానం లేని వ్యక్తులకు ఆర్ఎంపీగా చలామని అయ్యేందుకు వారికి సొసైటి పేరుపై గుర్తింపు కార్డులు ఇష్టారాజ్యంగా ఇచ్చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతంలో, పట్టణంలో పుట్టగొడుగుల్లా ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. అసలు ఏవరు ఈ ఆర్ఎంపీ..వంకర బుద్ధి ఎందుకు వచ్చిందని అనుకుంటున్నారా..? అయితే చదవండి..గూడురు మండల పరిధిలోని ఓ గ్రామం అతనిది. అయితే పెద్దకడుబూరు మండల పరిధిలోని ఓ గ్రామంలో ఆర్ఎంపీగా వైద్య సేవలు అందించే వాడు. అయితే అప్పట్లో ఆర్ఎంపీ వైద్యుడిని ఒక దేవుడిలా భావించే వారు. దీంతో ఆ ఆర్ఎంపీ గ్రామీణ ప్రజల రోగాలను అసరాగా చేసుకొని కాసులు చేస్తూ అప్పట్లోనే కోట్లకు పడగలెత్తాడు. కొద్ది రోజుల అనంతరం ఓ బడుగు,బలహీన వర్గానికి చెందిన మహిళ దగ్గర తన వంకర బుద్ది చూపించడంతో ఆ గ్రామ ప్రజలు ఊరి నుంచి బహిష్కరించారు. అనంతరం ఎమ్మిగనూరులోని సోమప్ప సర్కిల్ నందు చిన్నపాటి క్లీనిక్ పెట్టుకుని వైద్య సేవలు నిర్వహించే వాడు. గౌడ్ కులానికి చెందిన మందుల దుకాణ యాజమానులు మందులు మా దగ్గరకే పంపాలని చెప్పడంతో వారి మాటలను లెక్క చేయకుండా స్వంతంగా ఆయనే మందులు రోగులకు ఇచ్చి క్యాష్ చేసుకునేవాడు. అయితే ఒక రోజు దంత వైద్యుడు లేని సమయంలో దంత సమస్యతో వైద్యశాలకు వచ్చిన రోగికి బలవంతంగా పళ్లు పీకడంతో కొద్ది రోజులకు ఆ పళ్లు ఇన్‌ఫెక్షన్ కావడంతో ఆ ఆర్ఎంపీ వైద్యుడిపై దాడి చేసినట్లు సమాచారం. దీంతో అక్కడి నుంచి సోమేశ్వర సర్కిల్ నందు ఓ ల్యాబ్ నిర్వహకుడుతో చేతులు కలిపి ప్రాథమిక చికిత్స కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. కొద్ది రోజుల అనంతరం కాసుల కక్కుర్తి కోసం కడుపు నొప్పితో వచ్చిన గర్భిణీకి కాన్పు చేయడంతో రక్త స్రావం ఎక్కువ కావడంతో గర్భిణీ మరణించడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులు ఆర్ఎంపీకి దేహశుద్ధి చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి కారాగారానికి వెళ్లిరావడం జరిగింది. దీంతో ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలో తిరిగి సొంత గూటికి చేరినట్లు పెద్దకడుబూరు మండల పరిధిలోని ఆదే గ్రామంలోనే సాయంత్రం ఆర్ఎంపీ వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే తన వంకర బుద్ధి మానుకొకుండా ఓ సొసైటి పేరుతో విద్యా అర్హత, పరిజ్ఞానం లేని వ్యక్తులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తూ వారికి చేసే దందాలకు అండగా ఉండటం చూస్తే ఆర్ఎంపీ బుద్ధి..వంకర బుద్దే అంటున్నారు ప్రజలు. మరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి వంకర బుద్ధి ఆర్ఎంపీ పై చర్యలు తీసుకుంటారో..లేదో..? వేచి చూడాల్సిందే అంటున్నారు ప్రజలు.

**- ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించాలి.. డిప్యూటీ డిఎంఆండ్‌హెచ్ఓ సత్యవతి**

ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించాలి. ఇష్టారీతిన వ్యవరిస్తూ ఇంజక్షన్లు, మందులు ఇవ్వడం లాంటివి చేసినా, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పరీక్షలకు రిఫర్ చేస్తూ, మెడికల్ షాపుల నిర్వహణ చేపడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. డబ్బుల కోసం ప్రజల ఆరోగ్యంతో చలగాటం అడడం తగదు. ఆర్ఎంపీ కేంద్రాల ఏర్పాటు కై విద్యా అర్హత, సర్టిఫికేట్లను పూర్తి స్థాయిలో పరిశీలించి అర్హత లేని ఆర్ఎంపీలపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.

## బిసి శ్రమ.. అందమైన బిజినవేముల..!

**బిజినవేముల(కోవెలకుంట్ల) అక్టోబరు 1 పభాతవార్త**

ఎన్నికల సమయంలో నాయకులు ఎన్నో వాగ్దానాలు చేస్తారు. అవి అన్నింటిని నేరవేచ్చి మాట మీద నిలబడే నాయకుడిని లీడరు అంటారు.అయితే చాలా మంది ఎన్నికలు ముగిసిన పిదప తాను చేసిన వాగ్దానాలను గాలికి వదలి తన పదవిని కాపాడుకునే పనిలో పడతారు. కాని ఇక్కడ మొదటి సారిగా రాజకీయ అరగ్రేటము చేసి ఒకే సారి శాసనకు వెల్లిన ఏకైక వ్యక్తి మా ఈ నాయకుడు బిసి జనార్ధనరెడ్డిని బిజినవేముల గ్రామ తెలుగు తమ్ముళు గజ్జల వుశేనయ్య, పెద్ద వుశేనయ్య, షరీఫ్, రాదాకృష్ణలు అంటున్నారు. అయన మాట ఇస్తే చాలు దాని కోసం ప్రభుత్వం నిదులు విడుదల చేయలని వచ్చే వరకు అగాలని చెప్పే వ్యక్తి అసలు కాదని పదవిలో ఉన్న లేక పోయిన తాను ఇచ్చిన మాట కోసం సొంత నిదులు వెచ్చి ఏకంగా 40సంవత్సరాలు నుండి కూడా పరిస్కారము కాని సమస్యకు పరిసా కరము చేసిన చూపిన వ్యక్తి జనార్దనుడన్నారు. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామంలో ఓట్లలోనే జనాబాలోను అదికముగా ఉంటుందని చెప్పారు. అలాంటి గ్రామంలో అయన శాసన సభ్యుడిగా ఎన్నికైనప్పటినుండి బిజినవేముల రూపు రేఖలను మార్చి వేసి ఏకంగా రూ 2.5 కోట్లను సిసి,రోడ్లు డ్రైనేజిలను ఏర్పాటు చేసిన వ్యక్తి అయనే అన్నారు. గతంలో గ్రామంలో ఎటు చూసిన మట్టిరోడ్లు, అలాగే మురికి నీరు విలయ తాండవము చేస్తుండటముతో దానికి చూసి చలించిన అయన గ్రామ రూపును మార్చి వేశారు. బిజనవేముల్లో 40సంవత్సరాల నుండి ఏనాడు జరుగని అబివృద్దిని చేసి చూపించారని చెప్పారు.గతంలో ప్రజలు ఇంట్లో నుండి బయటకు వస్తే మురికి నీటిలో ఇబ్బందుల పడుతూ నరకయాతను అనుభవిస్తు కాలం వెల్ల దీశారు అలాంటి మురికి కూపమును అందమైన బి,,,వేములగా మార్చిన వ్యక్తి మానాయకుడన్నారు. ఇప్పుడు నాల్గు అంచుల్లో ఎటు చూసిన అయన నిర్మించిన సిసిరోడ్డు దర్శణము ఇస్తున్నాయని చెప్పారు. అలాగే తాతల కాలం నుండి పరిస్కారము కాని గ్రామ స్వశాన వాటికకు అదికారములో లేక పోయిన రెడ్ గ్రావెల్ వేయించి రస్తాకు పరిస్కార మార్గం చూపించాన్నారు., అందుకే మేము ఏమిచ్చి మీ రుణం తీర్చకోవాలంటు వారు అంటున్నారు. ఈకార్యక్రమంలో రాదాకృష్ణ, పెద్దవుశేనయ్య, షరీఫ్‌లు పాల్గొన్నారు.

## పేదవాడి ఇళ్లపై అధికార పార్టీ ప్రతాపం

**(తరువాయి)** బొగ్గులైను ప్రాంతానికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. పోలీసులు, బాధితులు, భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేకలు, రణధ్వనులతో ఆప్రాంతమంతా అట్టుడికిపోయింది.పోలీసులు, బాధితులు బ్రహ్మానందరెడ్డి వాగ్వాదం చేసుకున్నారు. ఒక్కసారిగా తోపులాటలు జరిగాయి. దీంతో పోలీసులు భూమా బ్రహ్మానందరెడ్డిని నంద్యాల మూడోపట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్, మాజీ ఆర్ఐసీ ఛైర్మెన్ ఏవీ.సుబ్బారెడ్డి, లీగల్‌సెల్ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి, ఎన్ఎండీ.ఫిరోజ్ల ఆధ్వర్యంలో జాతీయరహదారిపై ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. నంద్యాలలో ఇటీవల వరుస సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఎప్పుడు ఏసంఘటన జరుగుతుందో అని ప్రజలు హడలెత్తిపోతున్నారు. కూల్చివేతలు తప్ప అభివృద్ధి చేతగాని ఈ అసమర్థ ముఖ్యమంత్రి పరిపాలించడం మన దుస్థితి అని టీడీపీ నాయకులు ఆరోపించారు. 70ఏళ్లుగా ఈప్రాంతంలో నివాసం ఉంటున్నామని కనీసం స్థలాలు ఎక్కడో చూపించి రోడ్డు చూపించి పొలాల్లో ఎలా కాపురం చేయాలంటూ బాధితులు పేర్కొంటున్నారు.పేద ప్రజల నివాసాలనుఅర్ధరాత్రి పడుకున్న సమయంలో కూల్చివేయడం ప్రభుత్వం నిరంకుశ ధోరణి కనిపిస్తుందన్నారు.మహిళలు కన్నీరు పెట్టుకున్నా కనికరించకపోవడం విశేషం. ఓట్లు వేసి ఈప్రభుత్వాన్ని గెలిపించుకున్నామని మాబ్రతుకులు ఈవిధంగా కూలుతాయని అనుకోలేదని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. తాతిరెడ్డి తులసిరెడ్డి బాధిత కుటుంబాలను ఓదారుస్తూ కూలగొట్టిన ఇళ్ల దగ్గర మహిళలతో ఫోటోలు దిగి భద్రపర్చుకోవాలని న్యాయపరంగా ఎదుర్కొని బాధితులకు న్యాయం చేస్తామన్నారు.చిన్నారులను సైతం వదలకుండా బాధిత మహిళలను, యువకులను శిరివెళ్ల, పాణ్యం, నంద్యాల, తదితర పోలీసుస్టేషన్లకు తరలించారు.

అరెస్టుతో ఉద్రిక్తతలు: నంద్యాల మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో భూమా బ్రహ్మానందరెడ్డి నిరసన వ్యక్తంచేస్తూ అక్కడే ధర్నా కార్యక్రమం నిర్వహించారు.పోలీసులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధితులు జాతీయ రహదారి వెంట నినాదాలు చేస్తూ ఎంపీ, ఎమ్మెల్యేలు మా ఓట్ల కోసం వచ్చినప్పుడు సమాధానం చెబుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు గోవిందనాయుడు, సుధాకర్, మిద్దె హుసేని, కౌన్సిలర్లు మాబువలి, పిచ్చికె నాగార్జున, జైనాబీ, శ్రీదేవి, మాజీకౌన్సిలర్లు కొండారెడ్డి, కొమ్ము శ్రీహరి, జయసింహారెడ్డి, విశ్వంతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవికాలం ముగిసినా.. విరమణ లేని అధికారి..!

**(తరువాయి)** దేవదాయ దర్మదాయ నియమ నిభందనల ప్రకారం పదవికాలం ముగిసిన ఉద్యోగిని ఈ విధంగా కోనసాగించడం ఎంత వరకు సబబు అని క్షేత్రంలో కోడైకూస్తున్నారు.ఈక్రమంలోనే పదవికాలం ముగిసిన పర్యవేక్షకునికి నిబందనలకు విరుద్ధంగా జీతా భత్యాలను కూడా చెల్లింపులు జరిపినట్లు విశ్వనసీయ వర్గాల సమాచారం.ఈ పదవికాలం ముగిసిన ఉద్యోగిని క్షేత్రంలో నిత్యన్నదానం జరిగేచోట భక్తుల తాకిడితో,ఆదాయ వనరులు కలిగిన చోటా విధులను దేవస్థానం ఉన్నాతాదికారి ఈ పర్యవేక్షకునికి కట్టబెట్టడం మరి విడ్డూరంగా ఉందని ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.పదవికాలం ముగిసిన ఉద్యోగి కోనసాగింపుపై దేవదాయ ధర్మదాయశాఖ ఉన్నాతాదికారులు,ప్రస్తుతం నూతనంగా భాద్యతలు స్వీకరించిన కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు సంయుక్తంగా వాస్తవాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాన్ని వెల్లడిపరచాల్సి ఉంది.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**- సర్పంచ్ సలహాదారుడు బోడబండ హనుమంతు,పంచాయతీ కార్యదర్శి గోపాల్**

**తుగ్గలి,అక్టోబరు 1,ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సర్పంచ్ సలహాదారుడు బోడబండ హనుమంతు,పంచాయతీ కార్యదర్శి గోపాల్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్చత సేవా కార్యక్రమం కింద గ్రామస్తులతో కలిసి శ్రమదానం కార్యక్రమం చేశారు. ఆసుపత్రి ఆవరణలో మొలచిన పిచ్చి మొక్కలు,ముళ్ల పొదలను తొలగించి పరిసరాలు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సలహాదారుడు బోడబండ హనుమంతు,పంచాయతీ కార్యదర్శి గోపాల్‌లు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతిఒక్కరు తమ ఇళ్లవద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు,వాలంటరీలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృద్దులను దృష్టిలో ఉంచుకుని వీల్‌చైర్లు విరాళం

**హొళగుంద,అక్టోబరు 1,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ షేక్షావలి,షాషావలి దర్గాకు అనంతపురం జిల్లాకు చెందిన ఓ భక్తుడు వృద్దులు,వికలాంగులకు 6వీల్‌చైర్లు,2మంచి నీటి వాటర్ కూలర్‌లు విరాళంగా అందచేసినట్లు దర్గా ఈఓ అబ్దుల్ రహిమాన్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎల్లార్తి దర్గాకు వచ్చే భక్తులు, వృద్దులు,వికలాంగులను దృష్టిలో ఉంచుకుని వీల్‌చైర్లు,తాగునీటి కూలర్లు అందచేసినట్లు తెలిపారు. వీల్‌చైర్లు దర్గాలో 3ప్రదేశాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. కావాల్సిన వారు తమను సంప్రదించి తీసుకెళ్లి మరలా అక్కడే పెట్టాలని సూచించారు. అలాగే ప్రతిఒక్కరు తమకు ఉన్నంతలో దర్గాకు విరాళం అందచేస్తే దర్గా అభివృద్ది చెందుతుందన్నారు. విరాళం అందచేసిన భక్తుడికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రాలో వైద్య సేవలు

**ఆదోని రూరల్,అక్టోబరు 1,ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రాలో వైద్య సేవలు అందిస్తున్నారని వైసిపి జిల్లా మైనార్టీ నాయకులు, మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఎండి ఇస్మాయిల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. కేవలం పదిరోజుల్లో 26లక్షల గృహాలను సందర్శించి 70లక్షల మంది ప్రజలకు వైద్య పరీక్షలు,96.8లక్షల రాపిడ్ టెస్టులు చేయడం హర్షించదగ్గ విషయమనా న్నరు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో పట్టణ,గ్రామాల్లో ఇంటి వద్దనే వైద్యులు బిపి,షుగర్ తదితర వైద్య పరీక్షలు చేసి మందులు అందచేస్తున్నారన్నారు. పేదప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్బంగా ఆయన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజారోగ్య పరిరక్షణ ఆకాంక్ష..ఆరోగ్య సురక్ష..!

**(తరువాయి)** శనివారం నుండి ప్రారంభమైన ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులు, వైద్యాధికారులు, విస్తృతంగా పర్యటిస్తున్నారు.. గత నెల 15వ తేది నుండి వైద్య సిబ్బంది అందరు గ్రామ గ్రామాల్లో వీధి వీధిల్లో పర్యటించి ఆరోగ్య సర్వేలు నిర్వహించారు.. అలాగే ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు.. ఈ సర్వేలో భాగంగా పిహెచ్‌సీలు, సిహెచ్‌సీలు, విలేజ్ క్లీనిక్‌ల పరిధిలో దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, క్షయ, లెప్రసీ పలు వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది.. ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను తెలుసుకోవడంతో పాటు అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అందుబాటులో ఉన్న వైద్యాధికారులతో చికిత్సలను అందించనున్నారు.. అవసరమైన మందులను అప్పటికప్పుడు ఇవ్వడంతో పాటు అత్యవసర వైద్య చికిత్సలు కూడా అందుబాలో ఉంచనున్నారు..పరీక్షలలో భాగంగా తొమ్మిది రకాలైన వైద్యులు పరీక్షలను నిర్వహించనున్నారు.. ఇందులో బీపీ, సుగర్, హిమోగ్లోబిన్, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వైద్య పరీక్షలు కూడా ఉంటాయి..అవసరమైన వారికి స్పెషలిస్ట్ వైద్యుల సేవలందించేలా పెద్ద ఆసుపత్రిలకు సిఫార్సు చేయడంతో పాటు ఆ వైద్య సిబ్బంది కూడా ఇక్కడ అందుబాటులో ఉంటారు.. ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం నెల రోజుల పాటు అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి.. జిల్లాలోని అన్ని మండలాలల్లో ఉన్న విలేజీ క్లినిక్‌లు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించే విధంగా కార్యాచరణను రూపొందించారు.. ఇందు కోసం అవసరమైన వైద్య సిబ్బందికి పూర్తిస్థాయిలో విధులు కెటాయించారు.. ఇక ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ప్రభుత్వ వైద్యులు, పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్లు, యూపీహెచ్‌సీ వైద్యులతో పాటు జిల్లా పంచాయతీ అధికారులు, డీఆర్‌డిఏ పీడీలు, సీడీపీవోలకు కూడా ఈ కార్యక్రమ బాధ్యతలను అప్పగించారు.. సురక్ష కార్యక్రమానికి సంబందించి ఇప్పటికే ఉన్నతాధికారుల దగ్గర నుండి క్షేత్రస్థాయిలో సిబ్బంది వరకు పూర్తిస్థాయిలో రెండు దఫాలుగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..

**ఐదు దశల్లో అమలు:** హెల్త్‌క్యాంపులు ప్రతి మండలంలో ఏదో ఒక గ్రామంలో నిర్వహిన్చడం జరుగుతుంది..ఇందులో వైద్యులు, ఇతర సిబ్బంది ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తారు.. మందులు కూడా ఉచితంగా ఇస్తారు.. అవసరమైన వారిని సమీపంలో పెద్ద ఆసుపత్రిలకు పంపించి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తారు..ఇక తొలి దశలో క్యాంపెయిన్, రెండో దశలో ప్రజల ఆరోగ్యంపై వాకాబుతో పాటు ఏడు రకాల వైద్య పరీక్షలు, మూడో దశలో మరోమారు హెల్త్‌క్యాంప్ ప్రజకలు అవగాహన కల్పించడం, నాలుగో దశలో వైద్య శిబిరాలు నిర్వహించడం, ఐదో దశలో కాలానుగుణంగా ఫాలోఅప్ సేవలు అందించనున్నారు.. ఇలా ఐదు దశలలో ఈ ఆరోగ్య సురక్షను ప్రణాళిక బద్దంగా కార్యచరణ ద్వారా అమలు చేయనున్నారు.. ఈ బృహత్తర కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు తప్పనిసరిగా హెల్త్ క్యాంప్‌లో స్థానిక ఎంఎల్ఏ హాజరు కావాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించినట్లు తెలుస్తోంది.. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమై వైఎస్సార్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడం రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ఒక అస్త్రంగా జగనన్న ఆరోగ్య సురక్షను యుద్ద ప్రాతిపధికన అమలు చేస్తున్నారు..అయితే ప్రభుత్వం ఏ ఉద్ధేశ్యంతో అమలు చేసినా ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలు సైతం స్వల్పకాలిక, దీర్ఘకాలిక **ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశంగా చెప్పవచ్చు..**

సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య సురక్ష: రామగిడ్డయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, కర్నూలు.. జిల్లా వ్యాప్తంగా ఉన్న వారందరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం.. మెగా క్యాంప్‌లు పేద ప్రజలతో పాటు అందరికీ ప్రయోజనకరంగా ఉండనుంది.. పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు పగడ్బందీ ప్రణాళిక ప్రకారం అవసరమైన కార్యాచరణతో ఇంటింటికి వెళ్తున్నాం.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాం.. ప్రతి కుటుంబంలోని సభ్యుల వివరాలు సమగ్రంగా సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నాం..

## గోపాల్ కుటుంబానికి అండగా ఉంటాం

**పెద్దకడబూరు,అక్టోబర్ 1,ప్రభాతవార్త:** చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక మనస్థాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన గోపాల్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని టిడిపి అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,యువనాయకులు దివాకర్‌రెడ్డిలు అన్నారు.మండల కేంద్రమైన పెద్దకడబూరుకు చెందిన టిడిపి నాయకులు గోపాల్ చంద్రబాబు అరెస్టు అయిన నాటినుండి అసహనానికి గురై తీవ్ర ఒత్తిడి కారణంగా గుండెపోటుతో మృతి చెందారని మృతుని కుటుంబ సభ్యులు విలేకరులకు తెలిపారు.ఆదివారం గోపాల్ కుటుంబాన్ని టిడిపి నేతలు పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు.టిడిపిలో గోపాల్ గత కొంతకాలంగా క్రియాశీలకంగా పనిచేస్తున్నారని గోపాల్ మృతి పార్టీకి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్‌సెల్ రాష్ట్ర నాయకులు యేసేపు,అంజి,మీసేవ ఆంజనేయులు,దశరథరాముడు తదితరులు పాల్గొన్నారు.

## మనిషి జీవితంలో వృద్ధాప్యం ఎవరికీ శాపంగా మారకూడదు..

**: ప్రతి ఒక్కరూ వృద్దులను గౌరవించడం అలవాటు చేసుకోవాలి....**

**: ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నిరుపేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేసిన సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ.**

**కర్నూలు అక్టోబర్ 01 ప్రభాతవార్త:**



మనిషి జీవితంలో ఎవరికి వృద్ధాప్యం శాపంగా మారకూడదని, ప్రతి ఒక్కరు వృద్ధులను గౌరవించడం అలవాటు చేసుకోవాలని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని గాయత్రి ఎస్టేట్లో ఉన్న శ్రీ గురుదత్త పాలీ క్లినిక్ లో అక్టోబర్ ఒకటవ తేదీ జరగనున్న ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భ ంగా నిరుపేద వృద్ధ మహిళలు సంతోషంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఆయన చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి అక్టోబర్ ఒకటవ తేదీని ప్రపంచ వృద్ధుల దినోత్సవం గా ప్రకటించిందని వివరించారు. మనిషి జీవితంలో బాల్యం, యవ్వనం,కౌమార్యం, వృద్ధాప్యమని నాలుగు దశలు ఉంటాయని, అయితే వృద్ధాప్యం దశ మాత్రం కొందరికి శాపంగా మారుతుందని చెప్పారు. వృద్ధాప్యంలో వృద్ధులకు మానసిక శారీరక సమస్యలు వచ్చే అవకాశం ఉందని ,బి.పి షుగర్, కీళ్ల నొప్పులు, న్యూరోలాజికల్ లాంటి అనేక ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళనలో ఉన్న వృద్ధులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో వృద్ధులకు చాలా గౌరవం ఉండేదని, ప్రస్తుతం ఉమ్మడి కుమ్మడి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో వృద్ధులు వృద్ధాప్యంలో అనేక సమస్యలు ఎదుర్కొం టున్నారని వివరించారు. వృద్ధాప్యంలో నిరాదరణకు గురైన వారిని చేరదీసి ఆదరించేందుకు వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేస్తున్నారని, అందులో ఉన్నప్పటికీ కుటుంబంలో కలిసి ఉన్నంత ఆనందం వారికి ఉండదని చెప్పారు. చాలామంది వృద్ధులు తమ సంపాదన మొత్తాన్ని తమ పిల్లల పేర రాసి ఇచ్చి తమ వద్ద ఏమీ లేక వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. వృద్ధాప్యంలో ఇలాంటి ఇబ్బందికర పరిస్థితిలు ఎదురు కాకుండా ప్రతి ఒక్కరు తమ వద్ద ఆర్థిక వనరులు ఉండేలా చూసుకోవాలని సూచించారు .అక్టోబర్ ఒకటో తేదీ ప్రపంచ వృద్ధాప్య వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులందరూ సంతోషంగా ఉండాలన్న ఉద్దేశంతోనే నిరుపేద బుద్ధ మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నానని తెలిపారు. నిరుపేద వృద్ధులకు సహాయం చేసేందుకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ శంకర శర్మ స్పష్టం చేశారు.

## పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం సుభిక్షం

**- సర్పంచ్ చలవాది రంగమ్మ**

**హొళగుంద,అక్టోబరు 1,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం సుభిక్షంగా ఉంటుందని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా పంచాయతీ అధికారి,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి,మండల విస్తరణ అధికారి ఆదేశాల మేరకు సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది,మహిళా పోలీసులు,వాలంటరీలు,పంచాయతీ సిబ్బంది కలిసి ఆదివారం ఏక్ తారీఖ్, ఏక్ సాత్,ఏక్ గంటా కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక బస్టాండ్ నుండి పాత పోలీస్‌స్టేషన్ వరకు చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధి చెందుతుందన్నారు. మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏడాదిలో వంద గంటలు,వారంలో 2గంటలు ప్రతిఒక్కరు స్వచ్ఛంధ శ్రమదాన కార్యక్రమానికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ స్వచ్ఛ కార్యక్రమానికి సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. దీంతో గల్లీ నుండి ఢిల్లీ వరకు స్వచ్ఛభారత్ రూపకల్పన కోసం ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా స్వచ్ఛభారత్,స్వచ్ఛమిషన్ అనేది మన దేశ ప్రధాని మోదీ యొక్క సంకల్పమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీవుల్లా,రవికాంత్,వార్డు సభ్యులు హమీద్,సర్పంచ్ తనయుడు పంపాపతి,సచివాలయ సిబ్బంది,మహిళా పోలీసులు, వాలంటరీలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ హక్కుల కోసం పోరాడుదాం

**ఆదోని,అక్టోబరు 1,ప్రభాతవార్త :** అక్టోబరు 1 ఆంధ్ర రాష్ట్ర అవతరణ స్ఫూర్తితో రాయలసీమ హక్కుల కోసం పోరాడాలని ఏపిడిఎ కన్వీనర్ ఆదినారాయణ అన్నారు. ఆదివారం ఆర్‌సిసి ఆధ్వర్యంలో ఏపిడిఎ,పిడిఎస్ఓ,ఏఐఎఫ్‌టియు భాగస్వామ్యంతో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలన్నారు. అక్టోబరు 1 అంటేనే రాయలసీమ హక్కులకు గుర్తుగా ఉందని దానిని ఈ రాయలసీమ సమాజం ఎన్నటికీ మర్చిపోవద్దన్నారు. నేడు ఉన్న ప్రభుత్వం నవంబరు 1న జరుపుతుందని అది సరైంది కాదన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా ఉన్న కర్నూలునే నేడు ఆంధ్రప్రదేశ్‌కి రాజధానిగా ఏర్పాటు చేయాలని కోరారు. పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ తిరుమలేష్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన రాయలసీమకు ప్రభుత్వాలు న్యాయం చేయాలన్నారు. ఆర్‌సిసి పొలిటికల్ ఆర్గనైజర్ రాజన్న మాట్లాడుతూ మద్రాసు ప్రెసిడెన్సీ నుండి విడివడి 1953అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్ర కర్నూలు రాజధానిగా ఏర్పడిందన్నారు. ఇప్పుడు దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఏదైనా ఉందంటే అది కేవలం మన రాష్ట్రమేనన్నారు. రాయలసీమ ప్రాంతానికి రావాల్సిన నీళ్లు,నిధులు,నియామకాల కోసం శ్రీభాగ్ ఒప్పందాన్ని చేసుకున్న దానిని ఏమాత్రం గౌరవించని పాలకులు నేడు ఈ ప్రాంత భవిష్యత్తును తాకట్టు పెట్టడానికి సైతం వెనుకాడటం లేదన్నారు. అందుకే రాష్ట్ర అవతరణ దినోత్సవమైన అక్టోబరు 1 స్ఫూర్తితో రాయలసీమ హక్కుల కోసం పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంగన్న,ఈరన్న,ఆర్‌సిసి నాయకులు శాంతరాజు,నాగేష్,ఉరుకుందు,రాజు,నాగరాజు,బసవరాజు,పిడిఎస్ఓ నాయకులు వీరేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజి తదితరులున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం అందరి బాధ్యత

**పగిడ్యాల, అక్టోబరు 1, ప్రభాతవార్త :** మన చుట్టూవున్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ అన్నారు. దేశవ్యాప్తంగామహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని దేశప్రధాని మోడీ పిలుపుమేరకు పగిడ్యాల మండల కేంద్రంలో ఆదివారం స్వచ్చత హిసేవ కార్యక్రమంమండల అభివృద్ధి అధికారి బివి.రమణ, గ్రామా సచివాలయ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి సర్పంచ్ శేషన్న అధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.నేను సైతం అంటూ జెడ్పీటీసీ పుల్యాల దివ్య నడుం బిగించి శ్రదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమెతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, వాలంటీర్లు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా భారీగా పెద్ద ఎత్తున్న ర్యాలీనిర్వహించారు. గ్రామపంచాయతీ పారిశుధ్యకార్మికులతోపాటు చీపురులు తీసుకుని పురవీధులను శుభ్రంచేశారు. సర్పంచ్ శేషన్న పారిశుద్ధ్యకార్మికుల చీపురుతీసుకుని బస్టాండులో అపరిశుభ్రంగా వున్న ప్రాంతంమంతా శుభ్రం చేశారు. ఎంపిడిఓ బివి.రమణ, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, ఎపిఓ శ్రీనివాసులు, ఎపిఓ మద్దిలేటి డ్రైనేజికాలువలో ఉన్న చెత్తాచెదారం తొలగించి గ్రామస్తులచేత ప్రశంసలు అందుకున్నారు రెవెన్యూ, అరోగ్యశాఖ, అంగన్‌వాడీ కార్యకర్తలు, అశాకార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అన్నిశాఖల సిబ్బంది.ఙజాతీయ ఉపాధిహామీ పథకం సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**ప్యాపిలి అక్టోబరు1(ప్రభాతవార్త):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి అన్నారు. ప్యాపిలి పట్టణంలో ఆదివారం స ్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడలిలలో రోడ్లను కార్మికులు, సచివాలయ ఉద్యోగులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎప్పటికపుడు ప్రజలు ఐక్యంగా కాలనీలలో వీధులను శుభ్రం చేసుకుంటే అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని యువత స్ఫూర్తిగా తీసుకుని పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ప్రతిరోజు శుభ్రం చేసుకుంటే చెత్త పెరిగిపోదని, పరిశుభ్రతను పాటించడం బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జంగం చంద్రశేఖర్, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నిజాముద్దీన్, ఈవోఆర్డీ బాలకృష్ణుడు, ఈవో శివకుమార్‌గౌడు, సచివాలయ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గంట పాటు స్వచ్ఛతా హీ సేవా

**కోవెలకుంట్ల,అక్టోబరు 1,ప్రభాతవార్త :** దేశ ప్రదాని నరేంద్ర మోడీ పిలుపు రాష్ట్రవ్యాప్తంగా ఒక గంట పాటు శ్రమదానము కార్యక్రమము స్వచ్ఛతా హీ సేవా పేరుతో చేపట్టారు అందులో బాగంగా కోవెలకుంట్ల మేజరు పంచాయితీ ఉపసర్పంచు పారిశ్రామిక వేత్త అయిన జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి అద్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమము చేపట్టారు. ఇందులో బాగంగా పట్టణంలోని గాందీనగరు,అయ్యప్పస్వామిదేవాలయ వీదిల్లో రోడ్డు అన్ని పరిశుబ్రము చేశారు.కార్యక్రమంలో ఈఓపిఆర్డి రాదికారెడ్డి, ఈఓ గోపినాద్, సిబ్బంది పాల్గొన్నారు.

**బిజెపి నాయకల అద్వర్యంలో :** మోడీ పిలుపుతో గంట పాటు శ్రమదానములో బాగంగా స్వచ్చతాహీసేవా కార్యక్రమమలో బాగంగా నంద్యాల జిల్లా బిజెపి కార్యదర్శి షేక్ చాందినీ, రాష్ట్ర కౌన్సిల సభ్యులు బిజ్జిగాల్ల లింగన్న అద్వర్యంలో స్థానిక మారెమ్మ వద్ద శ్రమదానము చేశారు.

## బిజినవేములలో స్వచ్ఛభారత్

**నందికొట్కూరు,అక్టోబర్ 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో సర్పంచ్ నేతృ త్వంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని ఆదేశాల మేరకు గ్రామంలో వీధివీధిన పారిశుధ్యం పనులు చేపట్టి చెత్తచెదారం తొలగించి శుభ్రపరిచారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్తానికులకు అధికారులు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు స్తానికులు పాల్గొన్నారు.

## వాసగిరి రత్నమ్మ ట్రస్టుద్వారా డ్రస్సులు వితరణ

**కోవెలకుంట్ల,అక్టోబరు 1,ప్రభాతలవార్త :** రాష్ట్ర స్థాయి బాల బ్యాట్‌మెంటన్ 8వ సబ్ జూనియర్ క్రీడాకారులు వాసగిరి రత్నమ్మ సేవా ట్రస్టు ద్వారా డ్రస్సులు వితరణ చేశామని ట్రస్టువ్యవస్థాపకులు వాసగిరి సాయికృష ్ణమూర్తి (లాయరుబాబు) యచెప్పారు.నంద్యాల జిల్లా మహానందిలో జరుగుతన్న రాష్ట్ర సాయి సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొం టున్న బాలబాలికలకు వారు కోరిన వెంటనే అందరికి డ్రస్సు లను అందించామని చెప్పారు.వీటి విలువ దాదాపు రూ 8000 ఉంటుందని వారు చెప్పారు.క్రీడాకారులు డ్రస్సులను సమకూర్చిన వాసగిరి శోబారాణి, సాయికృష్ణమూర్తి (లాయరుబాబు) లను నంద్యాల బాల బ్యాట్‌మెంటన్ అసోషియేషన్ కృతజ్ఞతలు చెప్పారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులపై విమర్శలు తగదు

**మంత్రాలయం,అక్టోబర్ 1,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పెద్దలపై మాజీఎంపి హర ్షకుమార్ విమర్శలు చేయడం తగదని మంత్రాలయం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బాబురావు అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పా ర్టీ సీనియర్ నాయకులు కెవిపి రామచంద్రరావు,మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డిపై నిందలు వేయడం మంచిదికాదన్నారు.వీరు కాంగ్రెస్ పార్టీకి చే సిన సేవలు ఎనలేనివన్నారు.ప్రస్తుతం పిసిసి అధ ్యక్షులు గిడుగు రుద్రరాజు పార్టీలో అందరి నాయకులను కలుపుకొనిపోయి పనిచేస్తున్నాడన్నారు. గతంలోమీరు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పదవులు అనుభవించినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సర్వ మతాలను,కులాలను సమానంగా చూస్తుందన్నారు.ఇప్పటికైనా మీరు పార్టీలో ఉ ంటూ పార్టీ నాయకులను విమర్శించడం మానుకోవాలని కోరారు.లేనిపక్షంలో నిరభ్యంతరంగా పార్టీనుండి బయటకు వెళ్ళవచ్చు అంటూ పేర్కొన్నారు.

## సిఎం చిత్రపటానికి ఆటోడ్రైవర్లు పాలాభిషేకం

**తుగ్గలి, అక్టోబరు 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలో ఆటోడ్రైవర్లు వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు తుగ్గలి మోహన్‌రెడ్డితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ముందుగా ఆటోడ్రైవర్లు వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు తుగ్గలి మోహన్‌రెడ్డి స్వగృహం నుండి ర్యాలీగా వెళ్లి దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుగ్గలి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పాదయాత్రలో అందరి కష్టాలను చూసి చలించి ప్రతి నిరుపేద కుటుంబానికి మంచి చేయాలనే సదుద్దేశ్యంతో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను వాలంటీర్ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే వాహనమిత్ర పథకం ద్వారా ఆటో,టాక్స్ డ్రైవర్లకు అండగా నిలిచి వారికి కూడా బ్రతుకుబండి లాగడానికి వాహనమిత్ర పథకం ద్వారా రూ.10వేలు వారి అకౌంట్‌లో వేసి భరోసానిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు,వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రభూమిని శుద్ధిచేద్దాం రండి..!

- మైనార్టీ నాయకులు ఉమ్మిసలీం

**ఆదోని,అక్టోబరు 1,ప్రభాతవార్త** మనల్ని కనిపెంచిన తల్లిదండ్రులు, తోబుట్టువులు,పెద్దలు చివరికి నీతో,నాతో సహా ఈ భువిలో పుట్టిన మానవజీవి కాలం ముగిసిన తరువాత చేరవలసిన గమనం,ఆగమనం,గమ్యం శివుడు కొలువైఉన్న ఈ (స్మశానం)రుద్రభూమిలోకేనని మైనార్టీ నాయకులు ఉమ్మి సలీం అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో ఉన్న హిందూ స్మశానవాటికను చూసి చలించిన ఆయన మాట్లాడుతూ ఈ రోజు మన దేశ ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ పిలుపునిచ్చినందుకు ఇక్కడకు రావడం జరిగిందని నా ఇంటి పరిసర ప్రాంతమో,నా వీధి,నా ఊరు శుద్ధి చేసుకోవడ మొక్కటే కాదని మన మనసులో ఉన్న హిందూ,ముస్లింలు ఓ సోదరులుగా ఆపాదించుకుని ఓ మానవతావాదిగా మన మాతపితృదేవతలను రుద్రభూమిలో కలిపిన ఈ నేల పాలకులకు, అధికారులకు చిత్తశుద్ధి లేక ఇలా శుద్ధి లేకుండా అయిపోయింది. రోజు ఉదయం,సాయంత్రం పరిసర ప్రాంతం వారికి బహిర్భూమిగా,రాత్రైతే మందుబాబులకు అడ్డాగా తయారైంది. కాలం చేసిన వ్యక్తులను కాలగర్భంలో పూడ్చడానికి బంధువులు స్మశానానికి తీసుకువస్తే రోదనలు ఆ శివుడికి ఎరుకగాని వచ్చినవారంతా మలినం వలన వచ్చే దుర్వాసనతో ముక్కులు మూసుకుని





కార్యక్రమం ముగించి పరిగెడుతున్న దౌర్భాగ్యం మన ఆదోని హిందూ స్మశానంలో ఉన్నందుకు ఓ సెక్యులర్ హిందువుగా నేను భాదపడుతున్నా నన్నారు. ఈ రుద్రభూమిని శుద్ధి చేయడానికి ఈరోజు లక్షరూపాయలతో పనులు ప్రారంభిస్తున్నానని ప్రతి ఆదివారం ఇక్కడికే వస్తాను తెలిసిన వారందరిని జోలిపట్టి చందాలు అడుగుతాను,శ్రమదానం చేసేవారు ఉంటే ప్రతి ఆదివారం రండి చేయిచేయి కలిపి మన మాతాపితృదేవతలను ఉంచి ఈ రుద్రభూమిని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, హిందూ సోదరులు పాల్గొన్నారు.

# రాయలసీమను ఎడారి కాకుండా కాపాడండి

- రిజర్వాయర్ల బొర్రలు పూడ్చడానికి నిధులు ఇవ్వని పాలకులు
- రాయలసీమ సాగునీటి సాధనసమితి



**నంద్యాల విద్య, అక్టోబరు 01, ప్రభాతవార్తః** ఏపీ రాష్ట్ర విభజన జరిగి 10 సంవత్సారాలు అయినప్పటికి రాయలసీమలో సాగునీటి పరిస్థితి అధ్వాన్నంగా ఉందని రాయలసీమను ఎడారి కాకుండా కాపాడాలని సాగునీటిసాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రైవేటు కళాశాలలో వైఎన్.రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. యేరువ రామచంద్రారెడ్డి, నిట్టూరి సుధాకర్‌రావు, కొమ్మా శ్రీహరి, పట్నంరాముడు, రాఘువేంద్ర, షణ్ముఖ, కరిమద్దెల ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీటి పరిస్థితి పెన్నంలో నుండి పొయ్యిలో పడినట్లు అయిందని గణాంకాలతో వివరించారు.రాయలసీమ వినాశం దిశగా రాయలసీమకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటానికి సమాజం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో ప్రజలు రాయలసీమలో చురుకైన పాత్ర పోషించే దిశగా సాగునీటి అవగాహన చేతిపుస్తకం 15రోజుల్లో సోషల్ మీడియా ద్వారా విడుదల చేస్తామన్నారు. సమావేశంలో మహిళా రైతు నాయకురాలు అడ్వకేట్ శ్రీదేవి, శ్రీహరి, హుసేని, బాలీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తా

- మసీదులో బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె,అక్టోబర్1,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలనీలో గల మాసుంబాషా ఖాద్రీ మసీదులో గల ఉచితంగా వేయించిన బోరును ఫాతేహాలు సమర్పించిన అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మాసుంబాషా ఖాద్రీ మసీదులో చాలా కాలం నుండి మంచినీరులేక నానా ఇబ్బందులు పడుతున్నారని తన కుమారుడు కాటసాని ఓబుల్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఉచిత బోరు వేయించడం జరిగిందని ఇంకా మసీదుకు సంబంధించి రూముల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి,వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,గౌండా నాగరాజు,రసూల్,గౌస్‌పీర్,అంబటి రవికుమార్‌రెడ్డి,బీసీ కాలనీకి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్షావలి,షాషావలి,మహమ్మద్ ఉసేన్,ఉసేన్ వలి,ముక్తార్ వలి,ఆటోనగర్ పెద్దన్న,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాంపస్ సెలక్షన్‌లో 32 మంది విద్యార్థుల ఎంపిక

- విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తాం ; ప్రిన్సిపల్



**ఆదోనిలీగల్, అక్టోబర్01, ప్రభాతవార్త ;** ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్‌లను హైదరాబాద్‌లోని హెటిరోలాబ్ కంపెనీ ప్రతినిధులు నిర్వహించగా, 32 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మొత్తం 84 మంది విద్యార్థులు (బీఏ, బీకామ్, బీయస్సీ కెమిస్ట్రీ) చేసిన విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించగా, ఇందులో 32 మంది ఎంపికైనట్లు చెప్పారు. వీరందరూ ఈనెల 4వ తేదీలోపల హెటిరోలాబ్ కంపెనీలో జాయిన్ కావాలని సూచించారు. కళాశాల విద్యార్థులకు చదువు ఒక్కటేగాక వారికి కావాల్సిన ఉపాధి అవకాశాలను కూడా కళాశాల యాజమాన్యం కల్పిస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ క్యాంపస్ సెలక్షన్‌లలో కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ స్వచ్ఛభారత్‌లో పాల్గొని పరిసరాలను శుభ్రం చేయాలి

- వెల్లాల మధుసూదనశర్మ



**ఆదోనిటౌన్, అక్టోబర్01, ప్రభాతవార్త ;** ప్రతిఒక్కరూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు స్వచ్ఛతా తాహి కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేసుకోవాలని వైసీపీ జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో సంవత్సరంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఆదోని మున్సిపల్ పరిధిలోని 35వ వార్డు పంజరాపోల్ కాలనీలో వైసీపీ జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వైసీపీ పార్టీ నాయకులు, కాలనీ మహిళలు, యువకులు పాల్గొని శ్రమదానం చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి స్వచ్ఛభారత్ కార్యక్రమం గురించి మహిళలకు వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవన్నారు. ప్రజలకు వార్డుల పరిధిలో సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శశనిటేషన్ సూపర్‌వైజర శివ, సచివాలయ శానిటరీ సెక్రటరీలు శ్రీనివాస్, హరితో పాటు వైసీపీ నాయకులు కురువ రవికుమార్, అగ్గిరాముడు, సులోచనమ్మ, సుజాతమ్మ, షేక్షావలి, రాము, లక్ష్మన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి'



**కొలిమిగుండ్ల, అక్టోబరు 1, ప్రభాతవార్త :** ఓటు ఎంతో పవిత్రమైనది, ప్రాధాన్యతమైనదని ఓటు హక్కును తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని విఆర్ఓ రామసుబ్బయ్య పెర్కొన్నారు. ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు గ్రామంలో సీనియర్ ఓటర్స్‌ను ఘనంగా సన్మానించారు. సీనియర్ ఓటరు గువ్వల రామ సుబ్బారెడ్డిని పూలమాలతో సత్కరించి, సన్మానించారు. ఓటు హక్కును తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, ఓటు వేయకుండా వుండరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో తలారి రమణయ్య, పారిశ్రామిక వేత్త రవికుమార్‌గౌడు, ఫోటో క్రిష్ణ పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో మనసుకు ఊరట... ఆసరా కావాలి

- నంద్యాలలో వయోవృద్ధుల సంక్షేమ దినోత్సవ కార్యక్రమం
- 80మంది పేదలకు దుప్పట్లు పంపిణీ

**నంద్యాల టెక్కె, అక్టోబరు 01, ప్రభాతవార్తః** మనిషి జీవితంలో బాల్యం, వృద్ధాప్యంను ప్రత్యేకంగా పేర్కొంటారు. ఎందుకంటే ఒకటి తెలియనితనం, రెండోది తెలిసి కష్టసుఖాల అనుభవాల సారాన్ని జీర్ణించుకున్న జీవితం. చిన్నతనం నుండి పిల్లల పెంపకంలో మార్పులు వస్తే అటు పెద్దవారి జీవితాలు మేలుకలుగుతుందని చిన్నతనంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవని ఈనాటి యువత వాటిని విస్మరించి ఒంటెద్దు పోకడలకు పోతున్నారని రామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మెన్ ప్రొఫెసర్ డా.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం నంద్యాలలోని వివేకానంద ఆడిటోరియంలో వయోవృద్ధుల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు కైప రాముడు, కార్యదరి ్శ రిటైర్డ్ హెచ్‌ఎం నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా 7గురు సీనియరు వయోవృదు ్ధలను ఘనంగా సన్మానించారు. సుబ్రహ్మణ్యం, పీరయ్య, పీజే.లారెన్స్, మాధవస్వామి, ఖలీల్ అహ్మద్, నాగసుబ్బారెడ్డి, విజయలక్ష్మి, వెలుగొండారెడ్డిలను వారి చేసిన సేవలకు సత ్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి పిల్లల్లో నైతిక విలువలు బోధించాలని సూచించారు. ఉదో ్యగులు పదవీ విరమణ చేసిన తర్వాత కూడా సమాజానికి సేవ చేయాలన్న తపన కలిగి ఉండాలన్నారు.ఈసందర్భంగా 80మంది పేదలకు ఉచితంగా దుప్పట్లను పంపిణీచేశారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావడం విశేషమని కొనియాడారు. కార్యక్రమంలో వెంకటయ్య, వెంకటేశ్వరరాజు, దేవనాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బండిఆత్మకూరు, అక్టోబరు 01, ప్రభాతవార్తః** వారంతా చిన్ననాటి స్నేహితులు...ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది వ్యాపారంలో, మరికొంతమంది ఉదో ్యగాల్లో స్థిరపడగా మరికొంతమంది ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. బండిఆత్మకూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 సంవత్సరం 10వతరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసుకున్నారు. 38 సంవత్సరాల తర్వాత వివిధ ప్రాంతాల్లో, వివిధ రంగాల్లో వృత్తిరీత్యా పనిచేస్తూ ఎక్కడక్కడో ఉన్న వారందరూ ఒకచోట చేరి ఆత్మీక పలకరింపులు, ఆత్మీయ ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, పార్వతి, గుర్రప్పలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు భాను జ్ఞానేశ్వర్, ప్రజాశక్తి రంగస్వామి, దేవేందర్‌రెడ్డి, సలాంఖాన్, కైలాస్‌నాథ్, లక్ష్మీనరసింహ, దుర్గాప్రసాద్, సుధారాణి, కురువ సంజీవరాయుడు, హరిప్రియ, భాస్కర్‌రెడ్డి, విజయలక్ష్మి, హుసేనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వేదావతి రిజర్వాయర్ నిర్మించడంలో ప్రభుత్వం కాలయాపన చేయడం తగదు..?

- నష్టపోయిన భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి
- సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్



**ఆలూరు,అక్టోబరు 1,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం కరువు ప్రాంతంలో వేదావతి రిజర్వాయర్ నిర్మించడంలో ప్రభుత్వం కాలయాపన చేయడం తగదని..సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్,ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని జ్యోతిబసు భవన్‌లో సిపిఎం తాలుక నాయకులు కెపి నారాయణస్వామి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ ప్రజలకు శాశ్వాత కరువు నివారణ కొరకు హాలహర్వి మండలం గూళ్యం గ్రామం పరిధిలో ప్రవహిస్తున్న వేదావతి నదిని 8టిఎంసిలతో రెండు రిజర్వాయర్లు నిర్మిస్తే 80వేల ఎకరాలకు సాగునీరు,2053గ్రామాలకు తాగునీరు అందించవచ్చున్నారు. ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ గత తెదేపా ప్రభుత్వంలో 1925కోట్లతో వేదావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని ఇప్పటి ప్రభుత్వం నిధులను కుదించి 3.5టిఎంసిలతో 2రిజర్వాయర్లు నిర్మిస్తామని రూ.1600కోట్ల నిధులు కేటాయించారు. అలాగే రిజర్వాయర్ నిర్మించే మెగా కంపెనీకి రూ.100కోట్లు మాత్రమే ఇచ్చి ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. ఆలూరు నియోజకవర్గానికి అన్ని వనరులున్నా ఉపయోగించుకోలేని పాలకులు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం వేదావతి రిజర్వాయర్ పనులు చేపట్టాలని ఆస్పరి మండలానికి సాగు,తాగునీరందించి రైతులను ఆదుకోవాలన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు భమికి భూమి లేదా బయట రేటుకు 3రెట్లు అదనంగా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పిఎస్ రాధాకృష్ణ,షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఏక్ తారీక్ ఏక్ గంట కార్యక్రమం

**గడివేముల, అక్టోబర్01, ప్రభాతవార్త ;** మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఏక్ తారీక్ ఏక్ గంటా కార్యక్రమాన్ని ఆదివారంనాడు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్లాస్టిక్ వాడకం వద్దు అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, డైనింగ్ హాల్, టాయిలెట్స్‌ను శుభ్రపరుచుకుని పాఠశాలోని వ్యర్థాలు అన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిడుతూరులో శ్రమదాన కార్యక్రమం

**మిడుతూరు, అక్టోబర్01, ప్రభాతవార్త ;** మిడుతూరు మండలంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ స్వచ్ఛత కేలియే కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధిఆరులు, వలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతర ప్రభుత్వ సిబ్బంది అందరూ కలిసి చీపురలు చేతపట్టుకొని వీధులను శుభ్రపరిచారు. ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.

# అందినంత దోచుకోని అప్పులపాలు అధోగతిపాలు చేశారు

**బేతంచెర్ల,అక్టోబర్1,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా పరిపాలన కొనసాగిస్తున్న వైఎస్సార్‌సీపీలోని ముఖ్యమంత్రి,మంత్రులతో సహా ఇతర ప్రజాప్రతినిధులు అందినంత దోచుకోని రాష్ట్రాన్ని అప్పులపాలు అధోగతిపాలు చేశారని మాజీ శాసన మండలి ఛైర్మన్ షరీఫ్ అన్నారు.ఆదివారం బేతంచెర్లలోని మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్ గృహం నందు ఆయన టీడీపీ మండల కన్వీనర్ యల్లనాగయ్య,ఇతర నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.రాష్ట్రంలో వైసీపీ పరిపాలన వచ్చినప్పటి నుంచి పరిపాలించే సామర్థ్యం లోపించడంతో ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం దగ్గర నుండి వైసీపీ ప్రజాప్రతినిధులందరూ ప్రజల సొమ్మును దోచుకోవడం దాచుకోవడం తప్పా చేసిందేమిలేదన్నారు.రాష్ట్రంలో ప్రజలకు అనుకూలమైన పరిపాలన చేసే సత్తా,సామర్థ్యం,ఆలోచన విధానం ఈ ప్రభుత్వానికిలేదని ఆయన దుయ్యబట్టారు.రాష్ట్రాన్ని సంక్షేమ పథకాల పేరుతో అప్పుపాలుచేసి అధోగతిపాలు చేస్తున్నారని ఆరోపించారు.రాబోయే కాలంలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.ఎలాంటి ఆధారాలు లేకున్నా తెలుగుదేశం అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్ చేయడం వల్ల భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన హెచ్చరించారు.వారితోపాటు టీడీపీ నాయకులు జిక్రియా,మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్,ఫయాజ్,ఎంఎస్ వలి తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛతహి భారత్ కార్యక్రమంలో ఉపసర్పంచ్



**అవుకు,అక్టోబర్1,ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అవుకు పట్టణంలో ఆదివారం స్వచ్ఛతహి భారత్ కార్యక్రమంలో అవుకు ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి పాల్గొన్నారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అవుకు ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి గంటసేపు చీపురుపట్టి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చునని ఆయన తెలియజేశారు.పరిసరాలను పరిశు భ్రం చేసుకునే బాధ్యత ప్రతిఒక్కరిదని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు అలాగే నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాసులు,ఈవో అశ్విన్‌కుమార్ మరియు సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ దిశగా నందవరం

**నందవరం, అక్టోబరు 1, ప్రభాతవార్తః** స్వచ్ఛభారత్ దిశగా నందవరంలో పరిసరాలు పరిశుభ్రతను ఉంచుకోవాలని వైసీపీ మండల కన్వీనర్ గ్రామ ఉప సర్పంచ్ శిశారెడ్డి గౌడ్, సర్పంచ్ తోట సావిత్రి పిలుపునిచ్చారు. ఆదివారం అక్టోబరు 1 స్వచ్ఛభారత్ దినోత ్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ అవరణ నుండి పోలీస్‌స్టేషన్ వరకు చీపురు చేతపట్టి చెత్త చేదారానిన ఊడ్చివేయడం, స్వచ్ఛభారత్ కార్య్రక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుద్ధమైన ఆరోగ్యవంతమైన గ్రామాన్ని అవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేసి చూపించాలని ఆయన గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు ప్రతి ఒక్కరు చెత్తను వీధుల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడ చెత్త వేయకుండా చూడాలని గ్రామ ప్రజలకు ఉపదేశించారు. స్వచ్ఛభారత్ ఉద్యమ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ కార్యకర్తలకు, గ్రామ వాలంటీర్లకు, గృహసారధులకు ప్రతే ్యక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి నిఖిల్ చక్రవర్తి గ్రామీణ విస్తరణ అధికారి ఈశ్వరయ్యస్వామి, పంచాయితీ సెక్రెటరీ ప్రసాద్, వైసీపీ నాయకులు దత్తాత్రేయ గౌడ్, యల్లా గౌడ్, చాంద్, సరళ, విజ్జి అన్న, మాల పంపయ్య, జయపాల్, గొల్ల గోపాల్, రామకృష్ణ, రాము, సుగురప్ప, రామాంజనేయులు, చుక్క బంగారి, వంకాయల పంపన్న గౌడ్, వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ఇంటర్ విద్యార్థి భవ్యశ్రీ మృతిపై క్రొవ్వొత్తుల ర్యాలీ

**వెల్దుర్తి,అక్టోబర్1,ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి భవ్యశ్రీని హింసించి హత్య చేసినట్లు కుటుంబసభ్యులు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.భవ్యశ్రీ మృతి భాధాకరమని ఆమె ఆత ్మకు శాంతి కలగాలని కోరుతూ వెల్దుర్తి పాతబస్టాండ్‌లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు,పార్టీల నాయకులతో కలిసి ఆదివారం రాత్రి క్రొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.తెలుగుతల్లి సర్కిల్‌లో వారు విద్యారి మృతికి సంబంధించి 2 నిమిషాలు మౌనం పాటించారు.విద్యార్థి మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర్‌రావు,బిజెపి నాయకురాలు శాంతి,ఏపి ఎమార్పీఎస్ నాయకులు నవీన్,జర్నలిస్టులు ఖాజాహుస్సేన్, మౌలాలి, హుస్సేన్‌ఆలం, రాజు,వీరేష్, రమేష్,ఉపాధ్యాయుడు అల్లబకాష్,మహేష్‌ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతో చంద్రబాబును సైకో జగన్ అక్రమ అరెస్టు చేయడం దారుణం

**కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 1, ప్రభాతవార్తః** రాజకీయ కక్షతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేయడం దారుణమని కె ఇ కృష్ణమూర్తి పేర్కొన్నారు. కర్నూలు నియోజవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అధ్వర్యంలో నగరంలోని ధర్నాచౌక్ నందు ఏర్పాటు చేసిన బాబుతో నేను నిరాహారదీక్షలో ఆదివారం కరూ ్నలు పార్లమెంటు లీగల్‌సెల్ అధ్యక్షులు జగదీష్ న్యాయవాదులతో కలిసి నిరాహారదీక్షు కూర్చోవడం జరిగింది. కార్యక్రమానికి టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కె ఇ కృష్ణమూర్తి, మాజీ మంత్రి దేవినేని ఉమ, టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముందుచూపు ఉన్న విజనరి నాయకుడు అలాంటి నాయకుడిని రాజకీయ కక్షతో అక్రమ అరెస్టు చేయడం దారుణమన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా కేసు నుంచి బయటపడతారని పేర్కొన్నారు. ఏ తప్పు చేయని చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం చాల బాధకలిగించిందన్నారు. భగవంతుడు జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని, చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసును వెనక్కుతీసుకోని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు జైలులో ఉన్న కారణంగా నా మనస్సు బాధతో ఉందని తాను జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం లేదని ఏవరు తనకు శుభాకాంక్షలు తెలపడానికి రావద్దని కె ఇ కృష్ణమూర్తి పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యుతులు నా ్యయవాదులు దాడిశెట్టి శ్రీనివాసులు, ప్రసాద్, శ్రీనివాసబట్, సుభాన్ మహబూబ్ బాష, నాగముని, మోహన్‌బాబు, విక్రమ్‌సింఘ్, గణేష్ సింఘ్,మహిళా న్యాయవాదులు జయలక్ష్మీ, మాధవి, హరి, పోలూరు హరినాథ్ చౌదరి, చంద్రశేఖర్, వెంకట్‌రావు, మాదన్న, శేషన్న, తిరుపతయ్య, మాదేశ్, రవికాంత్ పార్టీ నాయకులు వై నాగేశ్వర్‌రావు యాదవ్, డిగ్గం నాగరాజుయాదవ్, సోమిశెట్టి నవీన్ సత్రం రామకృష్ణుడు, రాజ్యలక్ష్మి తదితరులు పాలొ ్గన్నారు.

# పద్ధతి మార్చుకోకపోతే తాట తీస్తాం..

రౌడీషీటర్లకు ఎస్ఐ వార్నింగ్..!

**జూపాడుబంగ్లా, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** మండలంలో రౌడీషీట్లు కలిగిన వారికి ఆదివారం ఎస్ఐ మారుతీ శంకర్ స్థానిక పోలీసు స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు పద్దతి మార్చుకోకపోతే తాట తీస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సరైన నడవడికతో ఉండాలని, ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు.నేరాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులకు సంబందించి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రౌడీషీటర్లంతా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పకుండా ఉండేలా ప్రతి ఒక్కరు ప్రతి ఆదివారం పోలీసు స్టేషన్లో సంతకాలు చేసి వెళ్లాలని సూచించారు. రౌడీ షీటర్లు ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే వారిపై పిడి యాక్టు కింద మరోమారు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా బెల్టు షాపుల నిర్వాహకులకు కూడా కౌన్సిలింగ్ ఇచ్చారు. బెల్టు షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బెల్టు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యమన్నారు.

# గాజులదిన్నె ప్రాజెక్టు మునకహాభూముల రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలి



**గోనెగండ్ల అక్టోబరు 1 ప్రభాతవార్త** మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు ఆనకట్టు ఎత్తును ఒక మీటర్ పెంపు వలన మునకకు గురవుతున్న పొలాల రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని,పరిహారం అందించాకే పనులు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ సహాయ కార్యదర్శి సి.నరసింహుడు డిమాండ్ చేశారు.ఆదివారం మండల పరిధిలోని ఐరన్‌బండ, ఎన్నెకండ్ల,గ్రామాలలో మునకకు గురవుతున్న భూములను పరిశీలించారు.ఆయా భూముల రైతులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టు నీటి నిలువ సామర్థాన్ని 4.5 టీఎంసీల నుండి 5.5 టీఎంసీలకు పెంచడంలో భాగంగా ప్రాజెక్టు ఆనకట్టు ఎత్తును ఒక మీటరు పెంచే పనులు చేపట్టారని అన్నారు. ఈక్రమంలో గోనెగండ్ల,ఐరన్‌బండ,ఎన్నెకండ్ల, గంజహళ్ళి,నెరుడుప్పల గ్రామాలతో పాటు దేవనకొండ మండల పరిధిలోని తెర్నేకల్,గుమ్మరాళ్ల, లక్కందిన్నె, బెల్లందొడ్డి,బి.సెంటర్ గ్రామాల పరిధిలోని సుమారు రెండు వేల ఎకరాలకు పైగా భూమి ముంపునకు గురవుతుందని తెలిపారు.ఇందులో రెండు పంటలు పండేవి కాగా,మరికొన్ని భూములు మూడు పంటలు పండుతాయిని అన్నారు. గతంలోనే ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆయా గ్రామాల రైతులందరూ సుమారు 5వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేశారని అన్నారు.ఇప్పుడు మిగిలి ఉన్న ఎకరా, రెండు ఎకరాల భూములతో జీవనం సాగిస్తున్నం.మళ్లి ఆనకట్ట ఎత్తు పెంపు పేరుతో తక్కువ ధరకే భూములను తీసుకొని వారిని నిరాశ్రయులను చేయడం సరికాదని అన్నారు.ఎకరా పొలం బహిరంగ మార్కెట్‌లో రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల పలుకుతుండగా ప్రభుత్వం మాత్రం ముంపు రైతులకు ఎకరాకు రూ. 4,20 లక్షలు మాత్రమే పరిహారం ఇస్తామని అనడం మునక రైతులను మోసగించి గొంతు కోయడమేనని విమర్శించారు.వెంటనే జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి ముంపుకు గురమ్యే రైతులకు ఎకరాకు రూ.50లక్షల నష్టపరిహారం లేదా భూమికి బదులు భూమిని మరో ప్రాంతంలో కేటాయించాలని డిమాండ్ చేశారు.అలాగే కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.భూములకు పరిహారం ప్రకటించిన తర్వాతనే సర్వే పనులు చేపట్టాలని అన్నారు.లేని పక్షంలో ఆయా గ్రామాల రైతులందరిని సమీకరించి పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు.మునక భూముల రైతులు నజీర్‌సాహెబ్,వెంకటేశ్వరరెడ్డి,ఈశ్వరరెడ్డి,శ్రీనివాసరెడ్డి,నాగరాజు,తదితరులు రైతులు పాల్గొన్నారు.

# టీడీపీ విజయాన్ని ఆపలేరు

**బేతంచెర్ల,అక్టోబర్1,ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై సైకో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించినా టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అన్నారు.ఆదివారం బాబుతో మేము సైతం కార్యక్రమాన్ని పట్టణంలోని 13వ వార్డు నందు స్థానిక నాయకులు,మహిళలతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు జరుగుతున్న అన్యాయం పై గళమెత్తి ప్రజల మధ్య తిరుగుతున్నందుకే చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన అన్నారు.ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ కేసులు బనాయించినా సైకో జగన్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పుట్టగతులుండవని ఆయన హెచ్చరించారు.అనంతరం బాబుతో మేము సైతం ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామగోపాల్,నంద్యాల కుమారి,నాయకులు జేసీ మద్దిలేటి,వంశీకృష్ణ,నాగేశ్వరరెడ్డి,లోకేశ్ గౌడ్,నారాయణస్వామి,రామ్మూర్తి,నంద్యాల మధు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# వైసిపి మండల కన్వీనర్‌గా కప్పట్రాళ్ల మల్లికార్జున

**దేవనకొండ,అక్టోబరు 1,ప్రభాతవార్త :** వైసిపి మండల కన్వీనర్‌గా కప్పట్రాళ్ల మల్లికార్జున రెండోసారి నియమించద్దారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ 2024ఎన్నికల్లో ఆలూరులో వైసిపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. అలాగే మండలంలో కార్యకర్తలకు అండగా ఉంటూ మండల నాయకులందరి సహకారంతో మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించినటువంటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు వైసిపి ఇంచార్ ్జ గుమ్మనూరు నారాయణస్వామిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మహాలింగడు,మునిస్వామి,ఎర్రముల, తిప్పన్న,లక్ష్మన్న, రాజశేఖర్,రంజాన్,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# వేధింపు కేసులు నమోదు

**బేతంచెర్ల,అక్టోబర్1,ప్రభాతవార్త:** పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన ఇద్దరు వివాహితుల ఫిర్యాదుల మేరకు రెండు అదనపు కట్నం కేసులు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్,హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖరప ్పలు ఆదివారం తెలిపారు.తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నివాసముంటున్న అఖిలను గార్లదిన్నె మండలం అగ్రహారం గ్రామానికి చెందిన ధనుంజయ అనే యువకుడితో వివాహమైంది.వివాహమైన నాటి నుంచి భర్త ధనుంజయతోపాటు అత్త మల్లీశ్వరి,మరుదులు వంశీ,మహేష్,అతని భార్య శ్రావణి అదనపు కట్నం కోసం వేధిసు ్తన్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖరప్ప తెలిపారు.అలాగే పట్టణంలోని కొత్తబస్టాండ్‌కు చెందిన లావణ్య అనే మహిళను అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన పార్థసారథిరెడ్డికి ఇచ్చి వివాహం చేశారు.అయితే భర్తతోపాటు అత్త,మామలు,పెద్దమామలు అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపారు.

## యాగంటి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న.. హైకోర్టు జడ్జి దంపతులు



**బనగానపల్లెరూరల్, అక్టోబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి బి.కృష్ణ మోహన్ సతీసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ మేరకు జడ్జి దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్లకు వారిచేత ప్రత్యేక పూజలను, అభిషేకాలను నిర్వహింపజేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీ యాగంటి ఉమామహేశ్వరస్వామి చిత్రపటాన్ని జడ్జి దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి, బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి, ఎస్ఐ పి.రామిరెడ్డి, ఆర్ఐ రాఘవేంద్ర, వీఆర్వో సురేష్‌రెడ్డి, ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, లోకనాథ్, దేవుడు, సత్యమయ్య, రాఘవేంద్రశర్మ, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టిన బిజెపి పార్టీ మహిళ

: బిజెపి నాయకురాలు మోమిన్ షభాన



**ఆత్మకూరు అక్టోబర్1, ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛభారత్ కార్యక్రమంను అమలు చేసి దేశంతా పరిశుభ్రత పాటించే విదంగా ముందుకు వెళ్లాలని బిజెపి పార్టీ మోర్చ విభాగం మైనార్టీ నాయకురాలు మోమిన్ షభాన ఆదివారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని ఆరోగ్య జాగ్రత్తలను కాపాడుకోవడంలో ముందుండాలని వివరించారు. దేశ ప్రధాని నరేంద్ర మోది అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయనాన్నరు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో విష జ్వరాలను, ఆహ్లాదకరమైన వాతవరణంలో ఉండవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విశ్వరూపాచారి, శ్రీధర్‌గూప్తా, గోపాల్ , మౌళిబాష, అవులరెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలన చేస్తున్న వైసిపి

- జాబ్ క్యాలెండర్ అమలు చేయడంలో విఫలం
- టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి

**మంత్రాలయం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన చేస్తోందని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మంత్రాలయంలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార ంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేటివరకు ఒక్కసారి కూడా జాబ్ క్యాలెండర్ ఊసే ఎత్తలేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేస్తామని వాగ్దానం చేసినా ఆ వాగ్దానాన్ని మరచిపోయినట్లు తెలిపారు. మద్యాన్ని పూర్తిగా ఎత్తివేస్తామని చెప్పి ప్రజలను నిలువునా మోసం చేశాడన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చరిత్ర చాంతాడంత అవుతుందన్నారు. త్వరలోనే చంద్రాబాబు జైలునుండి బయటకు వస్తాడన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం సాధించడం తథ్యమన్నారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, అమర్‌నాథ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మీడియా కో-ఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, చావడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అంటే స్కిల్ డెవలప్‌మెంట్..జగన్ అంటే కిల్ డెవలప్‌మెంట్..!

- కేంద్ర మాజీ మంత్రి,తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి



**ఆదోని, అక్టోబరు 1, ప్రభాతవార్త**

చంద్రబాబు అంటే స్కిల్ డెవలప్‌మెంట్.. జగన్ అంటే కిల్ డెవలప్‌మెంట్.. అనేలా జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని కేంద్ర మాజీ మంత్రి, తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. పట్టణంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ మీనాక్షి నాయుడు, తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడుల ఆద్వర్యంలో ఆదివారం ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద 19వ రోజు నిరసన తెలిపి రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. కేంద్ర మాజీ మంత్రి, తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడులు దీక్ష శిబిరం వద్దకు చేరుకుని దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ దుర్మార్గపు పాలనలో చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం దారుణమని జగన్ కన్నా అవినీతి పరుడు ఈ దేశంలో లేడన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదన్నారు. లక్షలాది మంది విద్యార్థులు శిక్షణ పొందితే దుష్ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. జగన్‌రెడ్డి నిరంకుశ పాలన, అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం వైసిపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. బాబు విడుదలయ్యేంత వరకు ఈ పోరాటం ఆగదని ప్రజలంతా మా వెంటే ఉన్నారన్నారు. జగన్ ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఇది మంచిపద్ధతి కాదన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మాల సోదరులు జెబి గార్డెన్ రంగన్న, లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి, యువ నాయకులు మారుతి నాయుడు, సిద్దార్థనాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నాయకులు బుద్దారెడ్డి, మాభాష, జయరాం, రామస్వామి ,గోపాల్, సత్యన్న, నలకలకొండ ప్రతాప్, శివప్ప, సబ్బు, సదాపురం శేఖర్, వీరేంద్ర, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనమిత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, అక్టోబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ఐదవ విడత వైఎస్సార్ వాహనమిత్ర కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డిలు ప్రారంభించారు. ముందుగా వాహనమిత్ర లబ్దిదారులు బనగానపల్లె పట్టణ పోలీస్ స్టేషన్, జీఎం టాకీస్, ఆస్థానం, పాతబ స్టాండ్, పొట్టి శ్రీరాములు విగ్రహం సర్కిల్, ఎమ్మెల్యే స్వగృహం మీదుగా ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆటోను స్వయంగా నడిపారు. అనంతరం వాహనమిత్ర లబ్దిదారులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేపట్టిన ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఆటోవాలాలను వాహన మిత్ర పథకం ద్వారా ప్రతి సంవత్సరం రూ.10వేలు ఆటో యజమాని మరియు డ్రైవర్లకు ఇప్పటికే ఐదు విడతలుగా ప్రతి సంవత్సరం రూ.10వేలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు. ఎఫ్‌సీని మరియు ఇన్సూరెన్స్‌ను తప్పకుండా ప్రతిఒక్క ఆటో వాహనదారుడు చెల్లించాలని చెప్పారు. ఆటో యజమానితోపాటు ప్రయాణిస్తున్న ప్రయాణికులకు, వారికి కుటుంబం ఉందని కేవలం ఇన్సురెన్స్ ఉంటేనే ఆదుకోగలమని కాబట్టి ప్రతిఒక్క వాహనదారుడు తప్పకుండా ఇన్సురెన్స్‌ను కట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, జిల్లా వైసీపీ రైతు విభాగం మాజీ అధ్యక్షులు జిల్లెల్ల శివరామిరెడ్డి, ఎవరెస్ట్ బాబు, బండి బ్రహ్మనందరెడ్డి, బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి, కైప ప్రతాపరెడ్డి, కటికవానికుంట మోహన్‌రెడ్డి, పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఆంధ్రా బాషా, కరీం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆటో యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిలకల గూడూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**గడివేముల, అక్టోబర్01, ప్రభాతవార్త ;** పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారంనాడు గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలోన్పిరరతి గడపకు వెళిల రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రబుత్వాన్ని దీవించాలని కోరారు. లంచాలకు తావు లేకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సోమవారం అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే గ్రామంలో కొద్దిసేపు వీధులను శుభ్రం చేసి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీటీసీ రామస్వామి, గ్రామ సర్పంచ్ నారాయణ, బిలకలగూడూరు వైఎస్సార్సీపీ నాయకులు పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, పోగుల విజయభాస్కర్‌రెడ్డి, బుజనూరు శివరామిరెడ్డి, రఘుమాధవరెడ్డి, రవి, పెసరవాయి శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మంచాలకట్ట మేఘనాథ్‌రెడ్డి, ఆళ్లగడ్డ సర్వేశ్వర్‌రెడ్డి, గడివేముల ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, చిందుకూరు వెంకటకృష్ణారెడ్డి, బొల్లవరం భూపాల్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



**బనగానపల్లెరూరల్, అక్టోబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన 15 కార్పెంటర్ కుటుంబాలు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో ఆదివారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వ పాలనలో విసుగుచెంది నేడు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరడం జరిగిందన్నారు. అలాగే అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ ప్రభుత్వంలో సుఖంగాలేరని అదే విధంగా అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే టీడీపీ ప్రభుత్వంతో సాధ్యమవుతుందని వారు తెలియజేశారు. కావునా మేం టీడీపీలో చేరడం జరిగిందన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీసీ జనార్ధన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో విజయ్ కుమార్, సుబ్బరాయుడు, సూరి, వెంకట్, కిషోర్, సంతు, ఏసేపు, దిలీప్, సాగర్, సంతోష్, బాలు, రాజు, నాగయ్య, సురేష్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు ప్రపంచదేశాలు మద్దతు

- అరెస్టుకు నిరసనగా 19వ రోజు నంద్యాలలో దీక్షలు



**నంద్యాల టెక్కె, అక్టోబరు 01, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 19వ రోజు రిలే నిరాహారదీక్ష కార్యక్రమం కొనసాగుతుంది. తహశీల్దారు కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో దీక్షలు రాజపుత్ బొందలి సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టీడీపీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ మౌలానా అహ్మద్ సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేసి తప్పిదం చేశారని జగన్ అరెస్టు చేయడం వల్ల టీడీపీగ్రాఫ్ పెరుగుతుందని వైసీపీగ్రాఫ్ తగ్గిపోతుందని సర్వేలు చెబుతున్నాయన్నారు. నాలుగేళ్ల కాలంలో వైసీపీ ప్రజలపై భారాలు మోపి వారిని చితకబాదిందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అన్ని మతాలు, కులాల వారు తాముఅండగా ఉన్నామని మద్దతు పలకడం విశేషమన్నారు. దీక్షలో పాల్గొన్న వారికి సాయంత్రం మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి నిమ్మరసం ఇచ్చిన దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ సింగ్, అనిల్‌కుమార్ సింగ్, బాలాజీ సింగ్, భవాని సింగ్, చైన్ సింగ్‌తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- క్రీడల కోసం ఇండోర్ స్టేడియం, ఐదు ఎకరాల మైదానం అందుబాటులో : డిఆర్వో పుల్లయ్య




**నంద్యాల విద్య, అక్టోబరు 01, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లో కూడ అసక్తి చూపాలని భవిష్యత్తులో ఏదైనా క్రీడల సాధన చేస్తే వారికి మంచి భవిష్యత్తుతో పాటు మంచి ప్రభుత్వం ఉద్యోగం వచ్చే అవకాశం ఉందని జిల్లా రెవిన్యూ అధికారి అదనపు జిల్లా మేజిస్ట్రేట్ బెజ్జం పుల్లయ్య పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని రామకృష్ణ పిజి డిగ్రీ కళాశాలలో కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణారెడ్డి, కళాశాల డైరెక్టర్ హేమంతరెడ్డిల అధ్వర్యంలో "రాయలసీమ యూనివర్సిటి ఇంటర్ కాలెజియేట్ టోర్నమెంటు 2023-24 షటిల్ బ్యాడ్మింటన్ మెన్, ఉమెన్" పోటీలను ఘనంగ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కెవివి సుబ్బయ్య, ఫిజికల్ ఎడ్యూకేషన్ అసిస్టెంట్ డైరెక్టరు డా.కెవి కిశోర్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈకళాశాలలో క్రీడాలు అడుకునేందుకు ఐదు ఎకరాల మైదానం, ఇండోర్ స్టేడియం, రైఫిల్ షూటింగ్ వంటి క్రీడలకు శిక్షణలున్నాయని ప్రతి విద్యార్థి, విద్యార్థినిలు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు వాటి పట్ల అసక్తి పెంచుకోవాలన్నారు. చదువు, క్రీడలు రెండు విడదీయరాని బంధం ఉన్నాయని మీరు మీకోసం అడకుండా మీ టీమ్‌కోసం అడాలని అలాగైతే గెలుస్తారని పేర్కొన్నారు. షటిల్ టోర్నమెంటులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## పోస్టు కార్డు ఉద్యమం ఉధృతం



**ఆదోని రూరల్, అక్టోబరు 1, ప్రభాతవార్త**

బాబు కోసం మేముసైతం అంటూ చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేసినట్లు టిడిపి మాజీ ఇంచార్జ గుడిసె కృష్ణమ్మ అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మరియు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆదివారం మండగిరి పంచాయతీలోని భరత్‌నగర్ కాలనీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భరత్‌నగర్ కాలనీలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు. ప్రజల కనీస అవసరాలు అయినటువంటి నీళ్లు, రోడ్ల సమస్యలను తీర్చలేని పరిస్థితి నెలకొందన్నారు. స్థానిక ప్రజలు కాలనీలోని సమస్యలు గుడిసె కృష్ణమ్మ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు చెబుతున్నారన్నారు. వారానికి ఒకసారి తాగునీటిని విడుదల చేస్తున్నారని తమకు సరిపోవట్లేదని ఇంకా ఎక్కువ నీటి ట్యాంకులు కట్టించి కొళాయిల సంఖ్య పెంచితే బాగుంటుందని ప్రజలు చెబుతున్నారని ఆమె తెలిపారు. అలాగే రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కళ్లుతెరిచి భరత్‌నగర్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మాజీ ఎంపిపి మురళీ, సాదిక్‌వలి, రాష్ట్ర బిసి సెల్ మాజీ కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్, రవి, కృష్ణ, ఈరన్న, బాబురావు, నాగేంద్ర, లక్ష్మీకాంత్‌రెడ్డి, రాఘవరెడ్డి, పెద్దతుంబళం శ్రీనివాస్, నరసప్ప, నరసింహులు, భరత్‌కుమార్, వీరేష్, నాయకులు పాల్గొన్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనుల పరిశీలన

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, అక్టోబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ఆదివారం పరిశీలించారు. ముందుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో వారికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్లకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలకు పూలమాలలతో శాలువకప్పి సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో దాదాపుగా రూ.1.50కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే రూ.1 కోటితో ఆలయ పరిసరాల్లో సీసీ రోడ్లు, రూ.30లక్షలతో టాయిలెట్ల నిర్మాణం, రూ.20లక్షలతో డివైడర్ మరియు సెంటర్ లైటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో యాగంటి క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీరాపురం మనోహర్‌రెడ్డి, కటికవానికుంట మల్లేష్‌రెడ్డి, మీరాపురం జగదీశ్వరరెడ్డి, యాగంటి దేవస్థానం పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు మహేష్ శర్మ, లోకనాథ్‌శర్మ, దేవుడు, సత్యనారాయణశర్మ, ప్రవీణ్ శర్మ, రాఘవేంద్రశర్మ, కిషోర్ కుమార్ శర్మ, రమేష్ బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సొమ్మును దోచేసి అడ్డంగా దొరికిన గజదొంగ చంద్రబాబు..



**జూపాడుబంగ్లా, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

స్కిల్ స్కాంలో ప్రభుత్వ ఖజనాను దోచేసి అడ్డంగా దొరికిన గజదొంగ చంద్రబాబు అని, ప్రజాస్వామ్యంలో తప్పు చేస్తే శిక్ష అనుభవించాల్సిందేనని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. జూపాడుబంగ్లాలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షనేత చంద్రబాబుపై ఎన్నో కేసులు ఉన్నాయని, సాంకేతిక అంశాలను అడ్డుపెట్టుకుని స్టేలు తెచ్చుకుని కాలం గడిపేశారని, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అడ్డంగా దొరికి పోయారన్నారు. దొంగే ..బాధితుడన్నట్లుగా భ్రమింపజేయడం ద్వారా ప్రజల సానుభూతి పొందేందుకు ప్రయత్నించడం ఘోరమన్నారు. స్కిల్ స్కామ్‌లో ప్రభుత్వ ఖాజాన నుంచి రూ. 371 కోట్లు దోచేయడానికి చంద్రబాబే సూత్రదారి అనడానికి బలమైన సాక్ష్యధారలు దొరకడంతోనే సిఐడీ పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారని.. వాటి ఆధారంగానే ఆయనను కోర్టు రిమాండ్‌కు పంపిందని లబ్బి గుర్తు చేశారు. ఐదేళ్ళ అడ్డంగా తినేసిన బకాసులంతా కలిసి కంచాలు ఎవరి మీద మోగిస్తున్నారన్నారు. విజిళ్లు ఎవరి మీద ఊదుతారు.. హరన్లు ఎవరి మీద మోగిస్తారని ఎద్దేవ చేశారు. ధర్నాలు, ఆందోళనలతో భయపెట్టి కేసుల నుంచి తప్పించుకోలేరన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారులకు అందించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు, కొనుగోలు శక్తిని పెంచుతునార్నరన్నారు. పాలనలో నూతన సంస్కరణలతో ప్రజలకు చేరువవుతున్న ముఖ్యమంత్రి జగన్ మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట విన్నూత కార్యక్రమం అమలు చేయడం హర్షనీయమన్నారు. 98 జివో కింద మిగిలిన పోయిన వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగనన్న సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాములపాడు జెడ్పీటిసీ రామ లింగేశ్వరరెడ్డి, 80 బన్నూరు సొసైటీ చైర్మెన్ వై.వి.రమణ, తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, ఎన్.మల్లికార్జున, కాటం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలు వైసీపీలో చేరిక

**బనగానపల్లె, అక్టోబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన 30 కుటుంబాల వారు ఆదివారం టీడీపీ నుండి వైసీపీలో చేరారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ కాలనీకి చెందిన షేక్షావలి, షాషావలి, మహమ్మద్ ఉసేన్, ఉసేన్ వలి, ముక్తియార్ వలి, అమీద్, బషీర్, ఉసేన్ వలి, మహబూబ్ వలి, మహమ్మద్ రఫి, కార్పెంటర్ ఖాజా, ఉసేన్, అబ్బాస్, అకానిబాషా, ఇబ్రహీం, మగ్బుల్, మద్దయ్య, పక్కీరయ్య, నాగరాజు, రత్నమయ్య, వలిబాషా, హాజీవలి తదితరులకు చెందిన కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ యువజనసంఘం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి, భానుముక్కల రైతు సహకార పరపతి సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షులు జిల్లెల్ల శివరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, గౌండా నాగరాజు, అబ్దుల్, అత్తార్ జాహీద్ ఉసేన్, డాక్టర్ మహమ్మద్ ఉసేన్, సైకిల్‌షాపు మహబూబ్ వలి, కుమ్మరి సురేష్, బండి బ్రహ్మనందరెడ్డి, దేవుడు, పోలూరు కృష్ణ, అంబటి రవికుమార్‌రెడ్డి, ఖానిక్, రసూల్, అత్తార్ అఖిల్ ఉసేన్, సుబ్బరాయుడు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కుటుంబాలకు చెందిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు సక్రమంగా అందుతున్నాయని వారి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుండి వైపీలో చేరినట్లు వారు తెలిపారు.



## చికిత్స పొందుతున్న మహిళకు పించన్ అందజేసిన వాలెంటీర్

**నందికొట్కూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** పట్టణంలోని మూడవ వార్డులోని ఓ వృద్ద మహిళ శనివారం హఠాత్తుగా అనారోగ్యానికి గురి కావడంతో ఆమెను చికిత్స కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. 1వ తేదీన ఆమె పించన్ తీసుకునే అవకాశం లేక పోవడంతో అవసరాలకు డబ్బులతో ఇబ్బంది పడే అవకాశం మానవత్వంతో ఆలోచించిన కౌన్సిలర్ అల్లూరి క్రిష్ణ వెంటనే కర్నూలుకు వెళ్ళి పింఛన్ ఇవ్వాలని సూచించడంతో ఆదివారం వాలెంటీర్ సుభాషిణి కర్నూలుకు వెళ్ళి పింఛన్ అందజేశారు. దీంతో ఆ వృద్దురాలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

